క్లుప్తంగా

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో కోటా సత్యమాంబదేవి

బేస్తవారిపేట: మండలంలోని గొట్లమిండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి అర్చనలు, సహస్రనామ, కుంకుమ పూజలు, అఖండహారతి పూజలు చేశారు. పలు గ్రామాల భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

టెన్నిస్ టోర్నమెంట్‌లో విజేతల ప్రకటన



టోర్నమెంట్‌లో ప్రవేశం సాధించిన డాక్టర్ మోహన్‌రెడ్డి

గిద్దలూరు రూరల్: ఇన్విటేషన్ లాన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో గిద్దలూరుకు చెందిన జిల్లా లాన్ టెన్నిస్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ మోహన్‌రెడ్డి సెమీ ఫైనల్‌లో ప్రవేశం సాధించాడు. చిలకలూరిపేటలో 55 వయస్సు విభాగం వారికి నిర్వహించిన టెన్నిస్ టోర్నమెంట్‌లో డాక్టర్లు మోహన్‌రెడ్డి, ఏ.శంకర్‌రెడ్డి, ప్రసన్న, నాగేశ్వరరావు 6, 4 పాయింట్ల తేడాతో విజేతలుగా నిలిచి సెమీ ఫైనల్‌లో ప్రవేశం దక్కించుకున్నారు. ఈ పోటీలకు ఒంగోలు, బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల నుంచి మొత్తం 50 జట్లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా వారికి గిద్దలూరు లాన్ టెన్నిస్ విభాగం అధ్యక్షుడు డాక్టర్ సి.హెచ్.రంగారెడ్డితో పాటుగా పలువురు ప్రశంసించారు.

అల్లూరి పోలేరమ్మకు పూజలు



ప్రత్యేక అలంకారంలో పోలేరమ్మ తల్లి

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణ శివారులో అల్లూరి పోలేరమ్మ తల్లికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఆలయ అర్చకుడు వెంకటేశ్వర్లు అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకాలు, కుంకుమార్చన, పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలోని పుట్ట, నాగశిలలకు భక్తులు పూజలు చేశారు. పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఏర్పాట్లను ఆలయ ఈవో చెన్నకేశవరెడ్డి, ఆలయ చైర్మన్, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది శ్రీధర్‌రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

ఉత్తమ వలంటీర్‌కు పురస్కారం



కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న రోజకుమారి

తర్లుపాడు: మండలంలోని కలుజువ్వలపాడు సచివాలయం పరిధిలోని లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన ఇండ్ల రోజకుమారి మండల ఉత్తమ వలంటీర్‌గా ఎంపికైంది. శనివారం ఒంగోలులో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ దినేష్‌కుమార్ చేతులమీదుగా పురస్కారం అందుకుంది. ఈ సందర్భముగా వలంటీర్‌ను స్థానిక సర్పంచ్ దాస్, ఎంపీటీసీ సభ్యుడు తిరుపతిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు మందా కొండారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు సన్మానించారు. ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ వెన్నా ఇందిర హనుమారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మురారి తదితరులు ఆమెకు అభినందనలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో గోపూజ, మహానివేదన

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణ స్వామి ఆలయంలో ఆదివారం గోపూజ, మహానివేదన అర్చకులు మంకాల సత్యనారాయణ, శివప్రసాదుశర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నారాయణస్వామి మూలవిగ్రహమూర్తికి పంచామృతాభిషేకం, విశిష్ట పూజలు చేశారు. అనంతరం గోవుకు శాస్త్రోక్తంగా అర్చకులు గోపూజ నిర్వహించారు. భజంత్రీల మేళతాళాల నడుమ మహా నైవేద్యంతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం అందజేశారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, కొమ్మినేని వెంకట్రావు, ముదుమాల నారాయణరెడ్డి, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా ప్రభుత్వం

- అన్ని రంగాల్లో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం
- ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మేలు
- వైఎస్సార్ సీపీ మార్కాపురం ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

పొదిలి రూరల్: రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తూ, ఇప్పటికే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయంగా ప్రాధాన్యమిస్తున్నారని మార్కాపురం వైఎస్సార్ సీపీ సమన్వయకర్త, ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి పొదిలిలోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిశాలలో పట్టణంలోని ఆర్యవైశ్యులు, అన్నిరకాల వ్యాపార సంస్థల యజమానుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా వాసవీ మాత ఆలయంలో పూజలు నిర్వహించారు. గాంధీజీ, పొట్టిశ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ రాష్ట్రంలో ఆర్యవైశ్యులకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించారన్నారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కార్పొరేషన్ ద్వారా ఆర్థిక భరోసా కల్పించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య సత్రాలు, వాసవీ అమ్మవారి ఆలయాలు, సేవా ట్రస్ట్‌లను ప్రభుత్వం నుంచి తొలగించి పూర్తిగా ఆర్యవైశ్య వర్గాలకు నిర్వహణ హక్కులు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తనను గెలిపిస్తే నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించడంతోపాటు మరింత అభివృద్ధి చేస్తానన్నారు. సమావేశంలో మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, మార్కాపురం ఏఎంసీ చైర్మన్ షంషీర్ ఆలీబేగ్, వైఎస్సార్ సీపీ నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, ఎస్‌కే నూర్జహాన్‌బేగం, కల్లం సుబ్బారెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, జి.శ్రీనివాసులు, గుజ్జల సంజీవరెడ్డి, గుజ్జల రమణారెడ్డి, యక్కలి శేషగిరిరావు, జీసీ సుబ్బారావు, కంకణాల రమేష్, కె.సుబ్బారావు, గూడూరి వినోద్, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అన్నా

వైఎస్సార్ సీపీ ఆత్మీయ సమ్మేళనం నేడు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి

బేస్తవారిపేట: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సోమవారం ఉదయం 10 గంటలకు వైఎస్సార్ సీపీ శ్రేణులతో మార్కాపురం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కేపీ నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య తెలిపారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి ఎంపీపీ, పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై ఆత్మీయ సమ్మేళనంపై చర్చించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పార్టీ నాయకులందరికీ సమాచారం అందించాలని కోరారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

వలంటీర్లకు వందనం

స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సోమవారం వలంటీర్లకు వందనం కార్యక్రమం జరుగుతుందని ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి చేతులమీదుగా వలంటీర్లకు సన్మానం, ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసపత్రాలు పంపిణీ చేస్తామన్నారు.

నేడు ఎమ్మెల్యే అన్నా కొనకనమిట్ల పర్యటన

కొనకనమిట్ల: వైఎస్సార్ సీపీ మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే అన్నా రాంబాబు సోమవారం కొనకనమిట్లలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాలుగో విడత వైఎస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ, అనంతరం వలంటీర్లకు పురస్కారాలు, 12 గంటలకు మండల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబుతో పాటు మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి పాల్గొంటారని వివరించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు దొనకొండలో వలంటీర్లకు వందనం

దొనకొండ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు గ్రామాల్లోని వలంటీర్లకు వందనం కార్యక్రమం జరుగుతుందని మండల జేసీఎస్ ఇన్‌చార్జి గుంటు పోలయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గం, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి పాల్గొంటారన్నారు. మండలంలోని వలంటీర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, శివన్న అభిమానులు తప్పనిసరిగా పాల్గొని వందనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలయ్య కోరారు.

ఎన్నికల్లో వైఎస్సార్ సీపీదే విజయం



గంగవరంలో చంద్రశేఖర్‌కు హారతి ఇస్తున్న మహిళలు

పుల్లలచెరువు: రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్ని పార్టీలు కలిసినా వైఎస్సార్ సీపీదే విజయం అని యర్రగొండపాలెం ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. మన ఊరు–మన చంద్రశేఖరన్న కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని గంగవరంలో ఇంటింటి ప్రచారం చేశారు. గ్రామంలో చంద్రశేఖర్‌కు మహిళలు ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలో ఉన్న దివంగతనేత రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు జగనన్న చేసిన మేలు దేశంలో ఏ రాష్ట్రంలో జరగలేదన్నారు. మీకు మంచి జరిగితేనే ఓటు వేయమనే నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే కనిపించారన్నారు. రాష్ట్రంలో ఎన్ని పార్టీలు కలిసినా కూడా రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ జెండాను మీ అందరి సహకారంతో ఎగురు వేస్తామన్నారు. చంద్రబాబు చెప్పె మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని, రాష్ట్రంలో పగటి వేషగాళ్లు వస్తారని వారి మాయ మాటలు నమ్మవద్దన్నారు. గ్రామానికి చెందిన ఏడు కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీ చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ కె. వెంకటయ్య, మండలపార్టీ అధ్యక్షుడు బీవీ సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ వాగ్యానాయక్, పలు విభాగాల నేతలు చైర్మన్ శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు శ్రీలక్ష్మి, కోటిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, రవణారెడ్డి, పి. గంగరాజు, సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాములు, రవణారెడ్డి, కోటేశ్వరరావు, మస్తాన్‌రెడ్డి, ఆంజిరెడ్డి, వెంకటరెడ్డి, జానారెడ్డి, ఏడుకొండలు, శంకర్‌రెడ్డి, జక్కె వెంకటేశ్వర్లు, సాంబయ్య, వీరారెడ్డి పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శివ పార్వతుల కల్యాణం



లోక కల్యాణం కోసం హోమాన్ని నిర్వహిస్తున్న భక్తులు

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో ఆదివారం శివ పార్వతుల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు మణిశర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కల్యాణ మహోత్సవానికి వీక్షించేందుకు పట్టణానికి చెందిన భక్తులు భారీగా హాజరయ్యారు. శివ పార్వతుల కల్యాణోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో వేకువ జాము నుంచి ప్రణవ పంచాక్షరీ, ఓం నమశ్శివాయ ఏకాహం, సుప్రభాతసేవ, గణపతి పూజ, పుణ్యాహవచనం, మండపార్చన కార్యక్రమాల నడుమ నిర్వహించారు. 101 ప్రమిదలతో కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించారు. కల్యాణంలో పట్టణానికి చెందిన పలువురు దంపతులు పాల్గొన్నారు. కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు మణిశర్మ మాట్లాడుతూ ద్వాదశ జ్యోతిర్లింగాలుగా, అష్టదశ శక్తి పీఠాల్లో ఒక్కటైన శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి వెలిసిన శ్రీశైల పుణ్యక్షేత్రానికి ముఖద్వారంగా ఉన్న పెద్దదోర్నాలలోని లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో లోక కల్యాణార్థం శివపార్వతుల కల్యాణం, లక్షా దీపోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో పలువురు పాల్గొని లోక కళ్యాణం కోసం ప్రత్యేక హోమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలతో నగరోత్సవాన్ని నిర్వహించారు.



శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

విశ్వబ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలి

గిద్దలూరు రూరల్: విశ్వబ్రాహ్మణులు రాజకీయంగా చైతన్య పెంపొందించుకుని రాణించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నుపల్లె శ్రీనివాసాచారి అన్నారు. పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం వారికి ఆదివారం నిర్వహించిన సమావేశం ఆయన మాట్లాడారు. ముందుగా ఆర్టీసీ బస్టాండు వద్ద గల వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహం వద్ద పూలమాల వేసి అయ్యప్ప స్వామి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. గిద్దలూరు మండలం విశ్వబ్రాహ్మణుల సంఘం అధ్యక్షుడిగా మునుపాటి వీరభద్రాచారి ఎన్నికైన సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. విశ్వబ్రాహ్మణులంతా కలిసి కట్టుగా సంఘం అభివృద్ధి కృషి చేయాలన్నారు. ప్రతి విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు సంఘం అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు సుతారం శ్రీనివాసులు, వీరయ్య, శంకరాచారి, పాల్గొన్నారు.

ఘంటసాల పాటలు అజరామరం



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఆడిటర్ నాగరాజు

మార్కాపురం: ఘంటసాల పాటలు అజరామరం అని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బలమురళీకృష్ణ పేర్కొన్నారు. ఘంటసాల 50వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక రీడింగ్ రూము ఆవరణలో పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలుగు పాటల్లో మాధుర్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప గాయకుడు ఘంటసాల అని కొనియాడారు. ఏటా త్రివిక్రమ అభ్యుదయ కళా సంఘం ఆధ్వర్యంలో ఘంటసాల వర్ధంతి, జయంతి నిర్వహిస్తున్న కార్యదర్శి చిత్తారి రంగనాయకులను అభినందించారు. ఈ సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ చేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ పద్మజ, శాసనాల వీరబ్రహ్మం, ఆడిటర్ నాగరాజు, యార్డు డైరెక్టర్ పీఎల్పీ యాదవ్, సంస్థ కార్యదర్శి గుంటక సుబ్బారెడ్డి, ప్రముఖ గాయకులు పురాణం సుబ్రహ్మణ్యం, రాయప్రోలు వెంకటేశ్వర్లు, శైలజ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంగీత విభావరి నిర్వహించారు.

ఎస్సీ వర్గీకరణ పూర్తి చేయాలి



మాట్లాడుతున్న బ్రహ్మయ్య మాదిగ

మార్కాపురం రూరల్: కేంద్ర ప్రభుత్వం ఎస్సీల వర్గీకరణను పూర్తి చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ కోరారు. ఆదివారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలోనే వర్గీకరణ అంశాన్ని పార్టీలు ప్రస్తావిస్తూ మాదిగ ఓట్లను దండుకుంటున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల అధికారంలో ఉన్న బీజేపీ వర్గీకరణ విషయంలో మాదిగలను మోసం చేస్తోందని ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పూర్తి మెజారిటీ ఉన్న పార్లమెంటులో ఎందుకు బిల్లు ప్రవేశపెట్టలేదని ప్రశ్నించారు. కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ మాదిగల భవిష్యత్తుని అంధకారం చేస్తోందన్నారు. ఒకే వర్గానికి రిజర్వేషన్ సీట్లు కేటాయిస్తే ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో చాటుతామని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర కోకన్వీనర్ పి.షాలేమ్‌రాజు, ఎం.పీటర్, ఎస్.జయరాజ్, డి.విజయ్, కె.ఇసాక్, సీహెచ్ జోషి, డి.మణి, చిన్నబాము తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరుకు ఇంటర్ పరీక్ష కేంద్రం మంజూరు



తాళ్లూరులో నూతన పరీక్ష కేంద్రం

తాళ్లూరు (ముండ్లమూరు): మండల కేంద్రమైన తాళ్లూరులో గల ఊటుకూరి కోటయ్య శ్రేష్ఠ మెమోరియల్ బోర్డు హైస్కూల్, జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియెట్ పరీక్ష కేంద్రం మంజూరైనట్లు ప్రిన్సిపల్, జిల్లా పరీక్షల నిర్వహణ బోర్డు కమిటీ సభ్యులు కె. అంజనేయులు ఆదివారం తెలిపారు. గతంలో ఈ కాలేజీలో పరీక్ష కేంద్రం ఉండగా విద్యార్థుల సంఖ్య తగ్గడంతో పరీక్ష కేంద్రాన్ని రద్దు చేశారు. దీంతో పరీక్షలు రాయడానికి మండలంలోని విద్యార్థులు సుదూర ప్రాంతమైన దర్శి వెళ్లాల్సి వచ్చింది. విద్యార్థులు నానా అవస్థలు పడటంతో సమస్యను గ్రామ పెద్దలు ఆర్ఐఓ, ఆర్‌జేడీ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి తోడు ప్రస్తుతం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కాలేజీలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో నూతనంగా పరీక్ష కేంద్రాన్ని మంజూరు చేశారు. తాళ్లూరు, ముండ్లమూరు మండలాలలోని సుమారు 200 మంది విద్యార్థులు ఈ కేంద్రంలో పరీక్షలు రాయనున్నారు. మార్చి ఒకటో తేదీ నుంచి 18వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నట్లు చీఫ్ వై. గురవయ్య తెలిపారు. పరీక్షలను పగడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



తెలుగు బాప్టిస్టు చర్చిలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

చంద్రబాబువి ఓటు బ్యాంకు రాజకీయాలు



వైఎస్సార్ కార్యకర్త శిలార్‌కు ఆర్థిక సహాయం చేస్తున్న చంద్రశేఖర్

యర్రగొండపాలెం (పుల్లలచెరువు): బడుగు, బలహీన వర్గాల వారిని చంద్రబాబునాయుడు కేవలం ఓటు బ్యాంకు వాడుకుని వదిలేసే రకమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటి పర్తి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం స్థానిక అంబేడ్కర్ నగర్, ఇజ్రాయిల్ పేటలోని పలు చర్చిలల్లో ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడుని రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరని, గత పాలనలో ఆయన చేసిన అరాచకాలు ప్రజలకు గుర్తుండి పోయిదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల పేద ప్రజలకు మేలుజరిగే విధంగా సంక్షేమ పథకాలు అమలు పరిచి వారి గుండెల్లో నిలిచిన గొప్ప వ్యక్తిని ఆయన అన్నారు. తిరిగి జగనన్న ముఖ్యమంత్రిగా చేసుకోవాలని బడుగు, బలహీన, దళిత వార్గాలకు చెందిన వారు ఎదురు చూస్తున్నారన్నారు. నియోజకవర్గంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని, దళితవాడలో నెలకొన్న ఉన్న సమస్యలు తన దృష్టికి తీసుకొని వచ్చినట్లయితే తాను వెంటనే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ముందుగా చంద్రశేఖర్ రాకను గమనించిన కాలనీవాసులు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తి రెడ్డి, ఎంపీపీ కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ విజయభాస్కర్, మండల పార్టీ అధ్యక్షుడు కె. ఓబుల్‌రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాములు నాయక్, సర్పంచ్ అరుణాబాయ్, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ జబీబుల్లా, నాయకులు నర్రెడ్డి వెంకట రెడ్డి, కోటేశ్వరరావు, వై. వెంకటేశ్వరెడ్డి, బి. బాల చెన్నయ్య పాల్గొన్నారు.

దాతృత్వం చాటుకున్న చంద్రశేఖర్

యర్రగొండపాలెం (పుల్లలచెరువు): మనసున్న మనిషిగా తన దాతృత్వాన్ని చాటుకున్నాడు తాటిపర్తి చంద్రశేఖర్. యర్రగొండపాలెంకు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త షేక్ శిలార్ (మోటర్ మెకానిక్) అనే కార్యకర్త గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ నియోజికవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ ఆదివారం శిలార్ ఇంటికి వెళ్లి పరామర్శించి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి మంచి మనస్సు చాడుకున్నాడు చంద్రశేఖర్. కుటుంబ సభ్యులు చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలను తెలియచేశారు. ఆయన వెంట జిల్లా వైఎస్సాఆర్ సీపీ ఉపాధ్యక్షుడు మూర్తి రెడ్డి, ఎంపీపీ కిరణ్ గౌడ్, జెడ్పీటీసీ విజయభాస్కర్, మండల పార్టీ అధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాములునాయక్, సర్పంచ్ అరుణాబాయ్, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాసులరెడ్డి, వెంకటరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రూప్–2 ప్రిలిమ్స్ పరీక్ష



పరీక్ష హాల్లోకి వెళ్తున్న అభ్యర్థులు



పరీక్ష కేంద్రం వద్ద సీఐ వెంకటేశ్వరరావుకు సూచనలిస్తున్న సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా

మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని 9 కేంద్రాల్లో ఆదివారం గ్రూప్–2 పరీక్ష ప్రశాంతంగా సాగింది. ఆయా కేంద్రాల వద్ద డీఎస్పీ ఎం.బాలసుందరరావు ఆధ్వర్యంలో భారీ స్థాయిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలను సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా, పోలీసు అధికారులు పరిశీలించారు. బాలుర ఉన్నత పాఠశాలలో 384 మందికి 264 మంది, బాలికల ఉన్నత పాఠశాలలో 360 మందికి 268 మంది, సాయిబాలాజీ హైస్కూల్లో 280 మందికి 191 మంది, రెడ్డి మహిళా కళాశాలలో 250 మందికి 166 మంది, సాధనా జూనియర్ కళాశాలలో 500 మందికి గానూ 335 మంది, ఏ1 గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాలలో 500 మందికిగాను 367 మంది, జార్జి ఇంజినీరింగ్ కళాశాలలో 500 మందికి 342 మంది, ఇందిరా ఇంజినీరింగ్ కళాశాలలో 504 మందికి 322 మంది, గౌతమి జూనియర్ కళాశాలలో 300 మందికి గానూ 194 మంది హాజరయ్యారు. మొత్తం మీద 3578 మందికిగాను 2,449 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. లైజన్ ఆఫీసర్లుగా ఎంపీడీఓలు శ్రీహరి, కె.శ్రీనివాసరెడ్డి, ఎంవీ శ్రీదేవి, వై.వేణు, ఎ.రాజశేఖర్, బి.శంకర్‌రావు, జె.సుబ్బారెడ్డి, టి.కృష్ణారెడ్డి, సీహెచ్ శ్రీధర్, బాల చెన్నయ్య, రాజబాబు, నాగమణి, ఈశ్వర్, సీహెచ్ శ్రీనివాసులు, ఎస్వీ సత్యనారాయణ వ్యవహరించారు. రూట్ ఆఫీసర్లుగా హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ ఏడీ ఉదయ్ భాస్కర్, జిల్లా గిరిజన సంక్షేమాధికారి పి.జగన్నాథరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కె.అర్జున్‌నాయక్ వ్యవహరించారు. సీఐలు ఆవుల వెంకటేశ్వర్లు, రామకోటయ్య, ఎస్సైలు, కానిస్టేబుళ్లు బందోబస్తులో పాల్గొన్నారు.